ANDHRA JYOTHI

26 APR 2020

## డ్వాక్రా గ్రూపులకు రుణాలు

యానాం, ఏప్రిల్ 25: లాక్‌డౌన్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం డ్వాక్రా గ్రూపులకు మళ్లీ ఓడీ రూపంలో రుణం ఇస్తుందని ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. ఆరు నెలలు వరకు వడ్డీ ఉండదన్నారు. గ్రూపునకు రూ.50వేలు చొప్పున రుణం వస్తుందన్నారు. యానాంలో 442 గ్రూపుల్లో 4,420 మంది సభ్యులు ఉన్నారన్నారు. ఏడో నెల నుంచి వడ్డీ చెల్లించాలన్నారు. గ్రూప్ సభ్యులు తీర్మానం చేసిన అనంతరం మున్సిపల్ కమిషనర్ ఆమోదంతో బ్యాంకుకు పంపుతామన్నారు. తర్వాత రుణం పొందవచ్చన్నారు. కాగా యానాంలో పసుపు రంగు రేషన్ కార్డుదారులకు యానాం వృద్ధాశ్రమం ద్వారా ఐదు కిలోల బియ్యం ఇచ్చేందుకు నిర్ణయించామని మల్లాడితెలిపారు. సోమవారం నుంచి రేషన్ షాపుల్లో పసుపు రంగు రేషన్ కార్డుదారులు బియ్యం తీసుకోవాలని ఆయన కోరారు. యానాం ప్రభుత్వాసుపత్రిలోని ఐసోలేషన్ వార్డులను మంత్రి మల్లాడి పరిశీలించారు. కరోనా నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై అధికారులతో ఆయన చర్చించారు. ఇటీవల పుదుచ్చేరి నుంచి వచ్చిన వెంటిలెటర్లను ఆయన పరిశీలించారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న వారి యోగక్షేమాలు ఆయన అడిగి తెలుసుకున్నారు.



ఆసుపత్రిలోని వార్డులను పరిశీలిస్తున్న మంత్రి మల్లాడి

SAKSHI

26 APR 2020

## మేనిఫెస్టోను భగవద్గీతలా భావిస్తున్నారు

### పుదుచ్చేరి ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి

యానాం: సీఎం జగన్ తన పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీని ప్రస్తుత కష్టకాలంలోనూ అమలు చేస్తూ డ్వాక్రా మహిళలకు రూ.14 వందల కోట్లను సున్నా వడ్డీకి ఇవ్వడం హర్షణీయమని పుదుచ్చేరి ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు పేర్కొన్నారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మేనిఫెస్టోను భగవద్గీతగా భావిస్తూ మాటను తు.చ. తప్పకుండా పాటిస్తున్నారన్నారు.

## ఏపీ కృషి ప్రశంసనీయం: మల్లాడి

యానాం: కరోనా వైరస్ నియంత్రణలో, కష్టకాలంలో ప్రజలకు సహాయం అందించడంలోనూ ఏపీ ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. యానాంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 15 వరకు సముద్ర వేట నిషేధకాలంలో ఇచ్చే మొత్తాన్ని లాక్‌డౌన్ కాలానికి సైతం లెక్కించి ఏపీలో ఉన్న మత్స్యకారులకు ఇప్పుడే అడ్వాన్సుగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వైఎస్ జగన్‌కి లేఖ రాసినట్లు చెప్పారు.

ENADU

26 APR 2020

## రూ.2.10 కోట్ల రుణసాయం

**యానాం:** లాక్‌డౌన్ నేపథ్యంలో యానాం ప్రాంతానికి చెందిన 442 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.50 వేల చొప్పున రూ.2.10 కోట్ల రుణం ఇవ్వనున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు శనివారం తెలిపారు.

PRAJA SAKTHI

26 APR 2020

## ఐసోలేషన్ వార్డు పరిశీలన

**యానాం :** పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని ఐసోలేషన్ వార్డును పరిశీలించారు. కారోనా నివారణా చర్యలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో చర్చించారు. ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం క్వారంటైన కేంద్రాలను పరిశీ లించారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు.